
UNIVERSAL
LIBRARY
OU_204043
UNIVERSAL
LIBRARY

# మదన మోహన మాలవ్యా

రచయిత:—ఆర్. నారాయణమూర్తిగారు బి. ఏ.



ప్రకాశకులు:
కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు,
బుక్ సెల్లర్సు, రాజమండ్రి.

శ్రీ

# పండిత మదన మోహన మాలవ్యా
# జీవితచరిత్ర.


రచయిత:-

ఆర్. నారాయణమూర్తిగారు, బి. ఏ.



ప్ర[illegible]:

పసుపులేటి బాపిరాజు,

రాజమండ్రి.

1945.



కాపీరైటు]


[వెల 0—8—0

వేణు ఆర్టు ప్రెస్‌నందు ముద్రితము
ఆల్‌కట్ తోట, రాజమండ్రి.
1945

శ్రీ

శుభమస్తు_అవిఘ్నమస్తు.

శ్రీ పరబ్రహ్మణేనమః

# శ్రీ మదన్ మోహన మాలవ్యా

# జీవితచరిత్ర

శ్రీ మదన్ మోహన మాలవ్యా మాల్వా దేశమందు మిక్కిలి సంపన్న బ్రాహ్మణ గృహమందు జననమాయెను. ఈ మహనీయుని పూర్వులందరును అపూర్వ విద్యావంతులు. మిక్కిలిఆచారముతోఁగూడిన దైవభక్తులు. విశేషమైన ఖ్యాతి వడసినవారు. మహారాజులవలన బహూకరింపబడినవారు. సాంస్కృత భాషలో అఖండప్రజ్ఞావంతులు. గీర్వాణభాషలో ననేకమైన గ్రంథరాజములను వ్రాసియున్నారు. ఇప్పటికి రమారమి నాలుగువందల సంవత్సరములక్రితము మాలవ్యాగారి పూర్వులెవరో మాల్వాదేశమునుండి అలహాబాదుచేరి నివాసమేర్పరచిరి. అప్పటినుండియు అలహాబాదునే పండితుని నివాసస్థానమాయెను. ఆయన విద్యాభ్యాసమంతయు అలహాబాదులోనే జరిగెను. కాని జన్మస్థానమైన మాల్వాదేశముపై నాయన కభిమానముపోలేదు. ఆదేశస్థులను మిక్కిలి గౌరవించుచు వారి

మంచిచెడ్డలనుగూర్చి తలపోయుచుండెడివాడు. కొందరు మాలవ్యాగారు చాణక్య మంత్రివంశములోని వాడని చెప్పుచుండిరి. దీనికాధారము లేమియు చరిత్రములో గాన్పించుటలేదు. ఇది యొక విశేషము. ఈయనయొక్క విశేషమేధాప్రాభల్యమును బట్టి చాణక్యవంశజుడని చెప్పినను చెప్పవచ్చును.

పండిత మాలవ్యాగారి తండ్రిపేరు పండిత బ్రాజీనాథ్. ఈమహాశయుడు గొప్ప సాంస్కృతపండితుడు. అపూర్వమైన మేధావిజ్ఞాని. సాంస్కృతములో మిక్కిలి కొనియాడదగిన గ్రంథములను కొన్నిటిని వ్రాసెను. వానిలో కొన్ని అచ్చుపడక మూలపడియుండగా ఇటీవాత మాలవ్యా నాటిని ప్రకటించెను. అంతటి జనకునికటువంటి కుమారరత్నముండుట గొప్పవిశేషము. తండ్రి తండ్రిచేసిన పూర్వజన్మసుకృతమువలన యిట్టికుమారుడు జన్మించెనని ప్రజాభిప్రాయము. యథార్థముగానిది యతిశయోక్తి కాదు. బ్రజ్నీనాద్ గారు భగవద్గీతను, పురాణములను, విజమిచ్చి విషయము మిక్కిలి సులభశైలిని గ్రంథములను వ్రాయుటయే గాక ప్రజామనోరంజకముగా చదువుచుండెడివాడు. ముఖ్యముగా ప్రజలీయనను గురుభావముతో పూజించుచుండెడివారు. ధర్భంగమహారాజుగారును, కాశీమహారాజుగారును బ్రాజీనాద్ గారిని తలచు గౌరవించుచు ఆయన గ్రంథకాలక్షేపమువలన ఆనందించుచుండిరి. దైవభక్తికలిగి, లేమిచే బాధపడుచున్నను మెక్కువ సంతానముకలిగిన సంసారమైనను బ్రాజీనాద్ ధర్మ

మార్గమున జీవనముగడిపెను. ఈయనకు పుత్రసంతానమధికము తాను కష్టజీవియై కుమారులందఱకు విద్యను గఱపుచుండెను. మాలవ్యా ఆయనకు మూడవకుమారుడు. పుత్రులందరిలోను మాలవ్యాగారు లోకవిఖ్యాత పురుషుడాయెను. తండ్రియొక్క కులగౌరవములను లోకమునకు వెల్లడిచేసెను. తండ్రి మిక్కిలి యానందించెను.

పండిత మదనమోహన మాలవ్యాగారు అలహాబాదు నగరములో తనపూర్వులు నివసించిన గృహమందు 1861సంవత్సరములో డిశంబరు నెల 25 తేదీని జన్మించెను. అలహాబాదులోనేపుట్టి అక్కడనే పెరిగెను. ఈయన బాల్యదశనంతను అలహాబాదులో గడిపెను. ప్రప్రథమమున బాల్యదశలో రెండు సాంస్కృత పాఠశాలలలో విద్యనభ్యసించెను. మొదట ధర్మజ్ఞానోపదేశ పాఠశాలలో సాంస్కృత ప్రాథమికవిద్య నభ్యసించి పిమ్మట విద్యాధర్మవర్ధనీసభ అను పాఠశాలలో చదివెను. సాంస్కృతవిద్య పూర్తియైన తరువాత తండ్రి కుమారుని ఆంగ్లేయ పాఠశాలలో ప్రవేశపెట్టెను. ఆంగ్లేయములో ప్రాథమికవిద్య నభ్యసించి అతిత్వరలో 'జిల్లా' హైస్కూలులో ప్రవేశించెను. ఈపాఠశాలలో విద్యపూర్తియయిన తరువాత 'మూర్' సెంట్రల్ కాలేజీలో ప్రవేశించెను. కాలేజీ పరీక్షలలో ప్రథమవానిగా నిలబడుచుండెను. ఇతనిని గాంచిన కాలేజీ ప్రొఫెసర్లు కానందకరముగా నుండెను. నూతనవిషయములను గ్రహించుటలో నధికశక్తి గల

వాడని వారు గ్రహించి ప్రత్యేకముగా నితనిని చాలావిషయము లలో నుత్సాహపఱచుచుండిరి. ముఖ్యముగాగా మనమునువిద్య నుగూర్చి మాలవ్యా పరిపూర్ణమైన పరిశోధనా పరిశ్రమ చేయు చుండెను. ఈరెండుశాఖలలో నెవరేది ప్రశ్నించినను కడుతృప్తి కరమైన జవాబులు చెప్పుచుండెను. విద్యామత సంబంధమైన గ్రంథములన్నిటిని పరిశోధించెను. వీనిమీద బహిరంగముగా నుపన్యాసము లిచ్చుచుండెను. ప్రజలును యితనిసహాకారులును బహుశ్రద్ధగా నూతన విషయములను గ్రహించుచుండిరి. ఇతని అభిప్రాయమేమన ప్రపంచములో జాతిమతములు వెలువడియు న్నవి. ఏమతమెట్టినీతులను బోధించుచున్నదియు, హిందూదేశ మందలి వివిధ మతములకును అన్యమతములకునుగల సంబంధ వ్యత్యాసము లెట్టివనియు, పూర్వకాలములో మతపునరుద్ధారణ మెట్లుజరిగినవియు ననువిషయములను విమర్శించి తనఅభిప్రాయ ములను గ్రంథమూలకముగా వెలిబుచ్చుచుండెను. ఇక విద్యవిష యములలో పండితుని కెంతయభిమానమున్నదో 'కాశీవిశ్వవిద్యా లయు' స్థాపితమువలననే మనకు తెలియుచున్నది. ఇట్టివిఖ్యాతి గాంచిన విద్యాలయమును స్థాపించుటకు మాలవ్యా అహోరాత్ర ములు నిద్రాహారములులేక కష్టపడెను. మూర్ సెంట్రల్ కాలేజీలోవిద్యనభ్యసించుచున్న సమయముననే అలహాబాదులో నొక విద్యాసంస్థను సాగించెను. మఱియునొక హిందూసమాజ మును స్థాపించెను. ఇందుకనుకూలముగా చాలమంది పెద్దవారు

మెంబర్లుగాజేసి యతని యుద్యమమును ప్రోత్సహించిరి. వీటిని నిర్మించుటలో మాలవ్యా ముఖ్యాభిప్రాయము, సంఘోద్ధారణ, విద్యాభివృద్ధియును; ఇట్టివిషయములను తలపెట్టినను స్వలాభమున పేక్షించువాడుకాడు. ఎప్పుడును ప్రజాసేవకే పాటుపడెడువాడు. మాలవ్యా స్కూలుఫైనలు (Enterance Examination) పరీక్షను కలకత్తా యునివర్సిటీలో 1879 సంవత్సరములో బూర్తి చేసెను. తరువాత కలకత్తా మూర్ కాలేజిలో ప్రవేశించెను. అప్పటికింకను అలహాబాదులో కాలేజీలులేవు. 1881 సంవత్సరములో యఫ్. ఎ. క్లాసును, 1884 సంవత్సరములో బట్టపరీక్షయు బూర్తియయ్యెను. ఏడుసంవత్సరముల తరువాత ఎమ్. ఏ. క్లాసును, ఎల్. ఎల్. బి., క్లాసును ఒకేసారి ప్రారంభించి, ఎల్. ఎల్. బి, పూర్తిచేసి ఎమ్. ఎ. పూర్తిచేయుటనే విడచెను. ఈవిధముగా విద్యను కష్టపడి పూర్తిచేసెను.

విద్యాభ్యాసమును వదలివచ్చునరికి మాలవ్యా ఆర్థిక పరిస్థితులు బాగుండలేదు. మొదటినుండియు సామాన్యమైన పండిత సంసారముగాన ధనము కొంత కలుగుచునే యున్నది. 1884 సంవత్సరములో అలహాబాదు గవర్నమెంటు హైస్కూలులో నుపాధ్యాయునిగా బ్రవేశించెను. నెలకు 75 రూపాయల జీతముమీద 1887 సంవత్సరమువరకు నుపాధ్యాయునిగా పని చేసి విరమించుటకు బ్రయత్నముచేసెను. ఇట్టిసమయములో తన స్వగ్రామస్థుడగు డాక్టరు సతీష్‌చంద్ర బెనర్జీని కలిసికొనుట

తటస్థమాయెను. ఇతను గొప్పపలుకుబడియున్న వ్యక్తియు, స్వతంత్ర జీవనము చేయువాడును, గవర్నమెంటు నౌకరీచేయుచు రాజకీయ విషయములలో పాల్గొనకూడదు. అందుమూలమున స్వతంత్రశక్తియు, దేశాభిమానమును నశించుననని అభిప్రాయముతో వెంటనే తనయుద్యోగమునకు రాజీనామానిచ్చెను. 1886 సంవత్సరమున కలకత్తా కాంగ్రెసు మహావైభవముగా జరుగుచుండగా పండిత మాలవ్యా మూర్ కాలేజీలో దనగురువగు పండిత ఆదిత్యరామ్ గారితో కలిసి బహిరంగముగా నుపన్యాసములిచ్చెను. యితని యమోఘమయిన యుపన్యాసములు విని పెద్దనాయకులందఱును మిగుల యానందించిరి ప్రజలందరితనొక గొప్పవ్యక్తియని గ్రహించిరి. అప్పటినుండియే నితనికి గౌరవము, కీర్తియు కలిగెను. లోకవిఖ్యాత పురుషుడాయెను. తరువాత పత్రికలకు వ్యాసములను వ్రాయుచుండెను. అప్పటికి కీర్తిశేషులైన కలకంకర్ రాజావారు 'హిందుస్థాన్' అనునొక పత్రికను నడుపుచుండెను. మాలవ్యాగారి వ్యాసములజూచి తనపత్రికకు సంపాదకపదవి నొసంగుటకు బ్రయత్నించెను. ఇందులకంగీకరించి మాలవ్యా 1887 సంవత్సరములో 'హిందుస్థాన్' పత్రికాలయములో సంపాదకునిగా బ్రవేసించెను. పవిత్రమయిన ఉపాధ్యాయపదవియందు దీనికు మనస్సుపోవు చుండెను, కాని ఒకవిధమయిన విద్యసంకల్పముగల వ్యక్తియగుటచే విద్యాప్రచారమునకు బాటుపడు నుత్సాహము కలుగుటచేతను యూ

పదవిని విసర్జించెను. నెలకు 200 రూపాయల జీతముమీద రెండున్నర సంవత్సరములు హిందుస్థాన్ పత్రికకు సంపాదకునిగా విధివిధానములతో పనిచేసి వదలవేసెను. ఇతని చాకచక్యము నకును, మేధాశక్తికిని ప్రభుత్వము వారుకూడ మెచ్చుకొనిరి. అప్పటికీ 'హిందూస్థాన్'పత్రికలో విరివియైన స్వతంత్ర వ్యాసములను వ్రాయుటకు వీలులేకుండెను. కాని 'యిండియన్ యూనియన్'అను స్వతంత్రపత్రిక మంచి ప్రచారములో నున్నది. ఈపత్రికాధికారి పండిత బాల్చెయిరామ్ ద్వే అనునతడు పత్రికాసంపాదకుడగు బాబూ బ్రహ్మానందసింహా లక్నో పేవరు మిల్లునకు వెళ్ళిపోవుటచే వెంటనే యీస్థానమును పండితుడాక్రమించెను. ఈపదవిలో నుండగనే ప్రజాసేవకై అనగా ప్రజల యొక్క విద్యావిజ్ఞానమును వృద్ధిచేయుటకుగానొక వారపత్రికను ప్రచురణలో బెట్టెను. ఈపత్రికను హిందీభాషలో నడపెను. దీనిపేరు 'అభ్యుదయ' పత్రిక. దీనికి చందాదారులను నియమించి చాలపాటుపడెను. కొంతకాలమునకే పత్రికను వారమునకు రెండు పర్యాయములు ప్రచురించెను. దీనిపై ప్రజాదర్శన మధికమయ్యెను. గొప్పవ్యాసములను వ్రాయుచుండెను. గొప్పగొప్పవారిఅభిప్రాయములను వెల్లడిచేయుచుండెను. ఈ 'అభ్యుదయ' పత్రికనే 'ఇంగ్లీషుడెయిలీ' అనిమార్చి గొప్పప్రచారము యితరరాజధానులలో గూడచేసెను. ప్రజాభిప్రాయమును తెలిసికొనుటయే దీనిముఖ్యోద్దేశము. అన్యప్రదేశములో ప్రజల పరిస్థితులెట్లున్నదియు నీపత్రిక వలన పండితుడు సంపూర్ణముగా నవగాహన చేసుకొనెను. పత్రి

కా పరిచారముచేసి మాలవ్యాచేసిన మాతృసేవ మరియెవ్వరును చేసియుండలేదు. ఇతని మహోపకారము, స్వార్థత్యాగము ఆత్మచింత ప్రబలయాదరణము ధనమునంగు సేవయును మరియొకరియందు గాంచము.

పండిత మాలవ్యా హిందుస్థాన్ పత్రికను నడుపుచుండగా నితని స్నేహితులును హితులును న్యాయవాది పరీక్ష పూర్తిచేసినచో దేశమునకును ప్రజలకును గొప్ప ఉపకారము చేయుటకు సావకాశముండునని యితనిని ప్రోత్సాహపరచిరి. అందు ముఖ్యుడు ఎ. సి. హ్యూమను పతడు ఇతనికి మాలవ్యా యన్న చాలయభిమానము కాని న్యాయవాదిగా పనిచేయుట కితనికెంతమాత్రి మిష్టములేదు. ధనసంపాదన యందితనికి దృష్టి లేదు. దేశమందలి మతమును విద్యను పోషించి వాటినిమిత్తము తనజీవితమును గడుపవలెననికోరిక. ఈమూలకముగాన దేశసేవ చేయుటకే ప్రయత్నము చేయుచుండెను. కాని స్నేహితుల మరుక్కువను నెఱవేర్చుటకై లాకాలేజీలో ప్రవేశించెను. అక్కడుండియు పత్రికకు వ్యాసములను వ్రాయుచుండెను. 1891 సంవత్సరములో ఎల్. ఎల్. బి. పరీక్షయందు తీర్ణుడై 1893 సంవత్సరమునుండి హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీసు ప్రారంభించెను. ఒకప్పుడు మాలవ్యా లాకాలేజిలో చదువుచుండగా పండిత అజూధియానాథ్ వ్యాఖ్యానములో నతని విషయమయి నిట్లుచెప్పెను. 'మాలవ్యాజీ లాకాలేజీలో ప్రవేశించినప్పటినుండియు కాంగ్రెసుపని తగ్గించియుండెను' దీనికి హ్యూమ్ ప్రముఖు

చెట్టుచెప్పెను. 'అతను అదినిశ్చయమే! అతని దృష్టియంతయు చదువుమీద ప్రసరించెను.' వెంటనే దగ్గరనున్న మాలవ్యాగారు హెచ్చరించి పట్టామిట్లుచెప్పెను. 'మదన్ మోహన్! భగవంతుడు నీకు గొప్పమేధాశక్తిని ప్రసాదించి యుండెను. నీవిప్పుడు ప్రవేశింపబోవు వృత్తికి పదిసంవత్సరములవరకు మిక్కిలి శ్రమతో బనిచేసినచో తప్పక ఉన్నతస్థితికి రాగలవు. నిన్నుమించిన న్యాయవాదుండడనియే నా అభిప్రాయము. నీకీర్తి ప్రశాంతముగా దిక్కులకు వ్యాపించును. నీసేవ దేశమునకత్యవసరమై యుండును. అప్పుడు ప్రజలు నీవలన యోగక్షేమ[illegible]ొందగలరు?' కాని యుక్తివిషయము చెప్పడును మాలవ్యా [illegible]. అందలియర్థమును గ్రహించినచో యుండవచ్చును. కాని అనేకములైన వ్యాపకములతని దృష్టిని మరల్చుచు [illegible] వృద్ధిచేయుటకు కాలము సరిపోలేదు. న్యాయ[illegible]ములతో సివిలి[illegible] మంచిపేరు [illegible]యుండెను. గొప్ప కేసులలో బనిచేసి జయముగాంచెను. కాని యుక్తివిషయములను పరిశోధించుటకు తీరికలేక పోయెను. దృష్టిని నిలపక అనేక కార్యములను సాధించుచుండెను. అందుచే న్యాయశాస్త్రములో నితనికి నియమిత[illegible] పేరును గడించుటకు వీలులేకపోయెను. [illegible] వేసెను. [illegible] దానిని తన్ననివార్యముకాదా? మాలవ్యాగారి [illegible] అవకాశములన్నిటిని వదలుకొనెను. [illegible]

పోవుటయే దీనికి కారణము. ప్రచారములో ప్రజాసేవచేయు ప కాలమును వ్యతీతపఱచెను. సంపీత మాలవ్యాజీ విద్యార్థిగా నున్నప్పుడు కూడ దేశసేవయే తనవిధియని గ్రహించెను. కాబట్టి తన జీవితమున నన్నికాలము కలుగజేయు నెన్ని అవకాశములు కలిగినను, వానిన్నిటిని తన యుద్యమమునకు విఘ్నములుగా భావించెను.

శ్రీ మదనమోహనుడు విద్యార్థిగా నున్నప్పటినుండియు దేశసంబంధములగు కార్యములలో ముఖ్యముగా బనిచేయుచుండెను. పరిణామకమయిన కార్యములలో ప్రధానభాగమును తీసికొని పనిచేయుచుండెను. మానవజన్మ యుత్తమమయినది. ఈమానవజన్మలో మానవసేవచేయుట పరమోత్తమమని మదనమోహను నభిప్రాయము. అలహాబాదులోనున్న పఠనాలయము వలన యితనికి జ్ఞానవృద్ధియయ్యెను. దీనిసహాయమున విద్యాస్థానమును వృద్ధిచేసెను. హిందూసమాజమును క్లబ్బనొకదానిని నేర్పాటుచేసి దానికి మెంబర్లనుజేర్చి తానందు ముఖ్యుడై సమాజమును వృద్ధిలోనికి దీసికొనివచ్చెను. విద్య పురుషలక్షణమనియు, విద్యావిహీనుండు విస్పష్టపశువని విశ్వాసప్రయత్నములను చేసెడివాడు. అలహాబాదునందు స్థాపించిన ప్రతిసమాజముగాని, క్లబ్బుగాని, చదివెడువిద్యాశాలలుగాని మదనమోహనుని ప్రోత్సాహమువలన పైకివచ్చినవి. తనవృత్తియందు శ్రద్ధ

లేక ప్రజలకొఱకై సేవచేయుచు మధ్యమధ్య రాజకీయములలో పాల్గొనుచు నేతనాయకులసహచారములను గమనించుచు కాంగ్రెసులో ప్రవేశించుట కుద్యుక్తుడై యుండెను. 1886 సంవత్సరములో నిండియను నేషనల్ కాంగ్రెసు ద్వితీయసమావేశము దాదాభాయి నౌరోజీ ఆధిపత్యముక్రింద కలకత్తాలో జరుగుచుండ మదనమోహనుడు కలకత్తా వెళ్ళి కాంగ్రెసులో ప్రవేశించెను. ఈకాంగ్రెసుమహాసభలో కార్యక్రమము జరుగుచుండగా చాలమంది యుపన్యాసములిచ్చిరి. ఉపన్యాసోద్ఘాతములను విని మదనమోహనునికి ఆవేశము కలిగెను. తానుకూడ చిన్న ఉపన్యాసమునీయవలెనని కుతూహలము కలిగెను. ఇదిగ్రహించి పండిత ఆదిత్యరామ్ యితనిని ప్రోత్సహించెను. అప్పుడు మొదటిసారి మదనమోహనుడు బహిరంగసభలో కాంగ్రెసునుగురించి మాట్లాడెను. ఇతనియొక్క ముఖలక్షణములును తీవ్రమైన యుపన్యాసమును ప్రజల నాకర్షించెను. ఆసంవత్సరము వెలువడిన కాంగ్రెసు సంవత్సరపురిపోర్టులో హ్యూమ్‌ప్రముఖుడు మదనమోహనునిగూర్చి యిట్లు వ్రాసెను. 'గత కాంగ్రెసుసభలో మాట్లాడినవారిలో మదనమోహనమాలవ్యాయొకడు. ఇతడొక గౌరవనీయమైన బ్రాహ్మణకుటుంబములోనుండి వచ్చెను. గొప్ప విద్యావంతుడు; ఇతని ముఖప్రభావమునుబట్టి యితడు గొప్ప మేధావియని చెప్పకతప్పదు. ఇతని ప్రశాంతమైన యుపన్యాసము ప్రజల కానందము కలుగజేసినది; ఇతని పట్టుదలయు

మనోభావములును యితని పదగుంభనములో మనకు తెలియు చున్నది. ఇతడు మాట్లాడునంతకాలమును కాంగ్రెసుహాలులో బహు నిశ్శబ్దముగా నుండెను. అనగా సభికులంతశ్రద్ధతో నితని వాక్చాతుర్యమును గమనించిరి. ఇతడు లెజిస్లేటివ్ కౌన్సిల మార్పులనుగూర్చి మాట్లాడెను. కౌన్సిలులో జేయవలసిన మార్పులయొక్క విధానములను విశదముగా బోధపఱచెను. ఇతని ఉపన్యాసములో నొక ముఖ్యవిషయమును చెప్పెను. 'ఎంత పన్ను విధించవలెనో పరిశీలించువారు లేనపుడు, పన్నును విధింపరాదు. ఇట్టి పరిశీలనాధికారములను ముందు నియమించి వారు పంపు నభిప్రాయములసహాయమున అధికారము పన్నును విధించవలెను'—ఆంగ్లేయుల రాజకీయబైబిలులో నిది మొదటి కమాండుమెంటు. మదనమోహనమాలవ్యా యీవిషయమును గూర్చియే మఱుచటిసంవత్సరము మద్రాసుకాంగ్రెసులో మాట్లాడెను. మొదటిసారికన్న రెండవసారి మిగులవిపులముగా మాట్లాడెను. దేశనాయకులును తక్కిన పెద్దవారు నితనిని కొనియాడిరి. రాజా సర్. టి. మాధవరావు, దివానుబహదూర్ ఆర్. రఘునాథరావు, మిస్టర్. యార్డ్లీనార్టను మొదలగువా రితనుపన్యాసమునకు చాల సంతోషించిరి. మున్ముందు మోహనుడు దేశసేవచేసి గొప్పప్రఖ్యాతి గడించునని వారనుకొనిరి.' మఱియు రెండవసారి మద్రాసు కాంగ్రెసురిపోర్టులో హ్యూమ్ యిట్లు వ్రాసెను—'అప్పుడు మదనమోహనుడు లేచి ఉపన్యాసమును

ప్రారంభించెను. ఇతనిమాటలనుబట్టి మేముగ్రహింపవలసిన విష యములు చాలనున్నవి. ఈసమస్యనుగూర్చి పరిశోధించి యున్న వాడుగాన మోహనుడు విషయములన్నిటిని సభికులు గ్రహింప కలుగునట్లు బహువిశదముగా గంభీరమైనస్వరముతో జెప్పెను. ఈరెండుపన్యాసములతోను మదనమోహనుడు కాంగ్రెసుసభల కలవడెను. తరుచు కాంగ్రెసు ప్లేట్ఫారముమీద మిక్కిలి ఆధిక్యతతో నుపన్యాసముల నిచ్చుచుండెను. ఇతనివాగ్ధాటియం దొక విధమైన ఆకర్షణయున్నది. అధిక్యతయున్నది. సులభ శైలిని మిక్కిలి మృదువుగాను త్వరితముగాను మాటాడుశక్తి యున్నది. చదువుకున్న కాలములోగూడ డిబేటులలో నితనికి మంచిపేరున్నది. అదియే పబ్లికుసభలోగూడ జూపకలుగుచుం డెను. ఎంతత్వరితముగమాట్లాడుచున్నను తానుమాట్లాడుచున్న విషయములను మఱచిపోక గొప్పఅభిప్రాయములను చెప్పును. ఆసంవత్సరమంతయు కాంగ్రెసును వృద్ధిచేయుటకు చాలశ్రమ పడెను. 1887 సంవత్సరములో మెడ్రాసుకాంగ్రెసునకు కొన్ని మాసములకుముందుగా మిస్టర్ హ్యూమ్ ప్రతిరాష్ట్రమునుండి యు డెలిగేట్లు వచ్చెదరని తలంచుచున్నను, పశ్చిమోత్తర ప్రాంతములనుండి డెలిగేట్లు వచ్చెదరను నమ్మకములేదనియు యువకులలోనెవరైన నారాష్ట్రములలో ప్రచారముచేసిన కాం గ్రెసు భయప్రదముగా జరుగుననియు తన యభిప్రాయమును పత్రికమూలమున వెలిబుచ్చెను. ఈవిషయమును పత్రికలోజదివి

హ్యూమ్ అభిప్రాయమును సావకాశముగా గ్రహించి యీ కార్యభారమును తనపై నిడుకొనెను. అప్పటికితని గృహపరిస్థితు లేమియు బాగుండలేదు. కాని కాంగ్రెసుప్రచారమునకు దగిన వ్యక్తిలేకనిన యితనికి బాధకలిగెను. వెంటనే పశ్చిమోత్తర రాష్ట్రములకు ప్రయాణమై, శాంతముగా ప్రతిపట్టణము వెళ్ళి పెద్దవారిని కలిసి వారిని ప్రోత్సహించెను. వెళ్ళినచోట్లలో కొన్ని ప్రాంతములలో నిలనివాతావరణాలు ఆహ్వానసంఘముకూడ బాగుండ లేదు. కాని ఆకష్టములకోర్చి తనవాక్పరిభాషమువలన అక్కడ ప్రజలను గొప్పగా ప్రోత్సహించెను. ఇతడుచేసిన కార్యము వలనే అంతటిదూరదేశమునుండి మద్రాసుకాంగ్రెసునకు 45 డెలిగేట్లుపైగా వచ్చియుండిరి. ఇతనిచాకచక్యమునకెంతయు నాయకులు సంతసించిరి. తరువాత మద్రాసులోజరిగిన కాంగ్రెసుసభల కెన్నడు నింతమంది డెలిగేట్లు యీప్రాంతములనుండి వచ్చియుండలేదు. తరువాత మిస్టర్ హ్యూమ్‌కోరికప్రకారము పశ్చిమోత్తర రాష్ట్రసంఘమునకు సెక్రిటరీగానుండి కాంగ్రెసుకమిటీకి కూడ తానే సెక్రటరీగానుండి చాలకాలము పనిచేసెను. మద్రాసుకాంగ్రెసుతరువాత మరుచటిసంవత్సరము అలహాబాదులో కాంగ్రెసుసభ జరుగవలెనని హ్యూమ్‌చెప్పి, ఆలహాబాదులో కాంగ్రెసునాహ్వానించి జయప్రదముగా జరుపుభారము మదనమోహానునిమీద విడచెను. 1888 సంవత్సరమున నలహాబాదులో కాంగ్రెసుసభను జయప్రదముగా జరుపునిమిత్తమయి

మదనమోహను డప్రమత్తుడై మిక్కిలి కుతూహలముతో బని చేయబూనెను. పండిత అజూధియానాథ్ రిసెప్షన్ కమిటీని మొదట కలిసియుండలేదు. పండిత భిషంబర్ నాథ్ కమిటీని కలిసి యుండెను. అందరునుకలిసి కార్యక్రమవిధానములను తీర్మానించు కొనిరి. ఈకాంగ్రెసులో కమిటీమెంబర్లందరును వారిశక్తివంచన లేక పనిచేసి మెప్పువడసిరి. కార్యక్రమకమిటీకి మదనమోహనుడు శక్రిటరీగానుండెను. ఈయుద్యమము జయప్రదముగా జరుగు టకు శ్రమపడినవారిలో ముఖ్యులు, రాయ్‌బహద్దూర్ లాలరాంచరణ్ దాసు, బాబూచెరూచంద్రమిత్ర; వీరు గొప్పగా కష్టపడియుండిరి. అందరు నేకీభావముతో మదనమోహనునికి సలహానిచ్చుచు సహాయముచేసిరి.

మరల 1892 సంవత్సరములో కాంగ్రెసుయొక్క ఎనిమి దవసెషను అలహాబాదులోనియమింపమని కాంగ్రెసును కోరగా నాసమయములోనే పండిత అజూధియానాథ్ చనిపోయెను. ఇతని మరణము ప్రజల కమితవిచారము కలుగజేసెను. ఆసంవ త్సరమున కలహాబాదులో కాంగ్రెసునడపుటకష్టమని జాయింటు సెక్రటరీయగు డబ్ల్యు. సి. బోనర్జీకి తెలియపరచుట మంచిదని కొందరు కోరిరి. కాని పండిత మదనమోహన మాలవ్యాజీయును మఱికొందరును మనోధైర్యముతో ప్రజాభిప్రాయములను త్రోచి వైచి కార్యసాఫల్యమునకు గడంగిరి. ఇందు పండిత బిషంభర్

నాథ్ అనుభవనీయుడైన నాయకుడగుటచే నితనినలహాపై యా సంవత్సరమున కాంగ్రెసును జయప్రదముగా జరిపిరి. 1908 సంవత్సరమున లక్నోలో జరిగిన కాంగ్రెసుసభ కితడధిపతిగానుండెను నురల మంచిసమయములో. 1909 సంవత్సరమున పేరంటమును మెంటున కధిపతిగానుండి పనిచేసెను. ఇతడు వృద్ధాప్యములో నుండి అనుభవముతో బనిచేయుటచే అన్ని కార్యములును జయప్రదముగా జరిగెను. రాజకీయములో బ్రవేశించినప్పటినుండియు శ్రీ మదన్ మోహనమాలవ్యాజీ గొప్పవర్కరని ప్రజలుగ్రహించకలిగి చాలకాలమువరకును అలహాబాదు పురపాలకసంఘములో మెంబరుగా నెన్నుకొనిరి. ఈమున్సిపాలిటీ కొకటి రెండు పర్యాయములు వైజ్ చైర్మన్‌గా బనిచేసియుండెను. పట్టణముందలి ప్రజాసౌకర్యములకై చాల పాటుపడెను. పురములో నమితగౌరవమును సంపాదించెను. తరువాత అలహాబాదు యూనివర్సిటీకో గూడ మెంబరుగా నెన్నుకొనబడెను. విద్యాసంబంధమైన ప్రతిసంస్థలో నితడు మెంబరుగానుండెను. ఉండుటయేగాక విద్యార్థులకుపయుక్తమగు కార్యములనెన్నిటినో చేసియుండెను. ఏసంస్థనైన నూతనముగాస్థాపించి, వానికి మూలధనముకై మాలవ్యాజీ పాటుపడినట్లు మఱియొకవ్యక్తిచేయజాలడని మనము గట్టిగాచెప్పవచ్చును. కాశీవిశ్వవిద్యాలయమే దీనికి తార్కాణము. దీనికి పదిపండ్రెండుసంవత్సరము లనంతరము లెజిస్‌లేటివ్ కౌన్సిలునుండి 1902 సంవత్సరములో పండితజీసం

బర్నాఫ్ వృద్ధాప్యమువలన తనపదవిని వదలి బయటకువచ్చి యాస్థానములో మాలవ్యాజీని యెన్నుకొనునట్లు జేసెను. అప్పటినుండి చాలకాలమువరకును లెజిస్లేటివ్ కౌన్సిలులో మెంబరుగా నుండెను. కౌన్సిలులోజరుగు తీర్మానములను విషయముల నతడు బాగుగా బరిశీలించి కౌన్సిలుమార్పులకొరకై చాలపాటుపడెను. తనపదవియొక్క అధికృతను, పదవికున్న బాధ్యతను, తనపనులలోను వాగ్వాదములలోనుజూపెను. ఆ సమయములో బండిల్కండ్ లేండ్ యేలియనేషన్ బిల్లు విషయమై యెక్సయిజ్ బిల్లుమీదను మాలవ్యాజీయిచ్చిన యుపన్యాసములనుబట్టి యితనికిని తక్కినమెంబర్లయొక్క వివేకమునకును చాల వ్యత్యాసమగుపించెను. ఇతడు గొప్పమేధావియని కౌన్సిలును ప్రజలునుకూడ గ్రహింపకలిగిరి. కౌన్సిలులో ప్రజల కనుకూలమయినవిషయములనుగూర్చి శ్రమపడినను తమకనుకూలురు తక్కువగానుండిరి. కాని తరువాత నూతనకౌన్సిలు ప్రారంభమయినవెంటనే యితనికి బలమయినసహాకారులుండిరి. అందు ముఖ్యులు ఆనరబుల్ పండిత మోతీలాల్ నెహూృయును, ఆనరబుల్ బాబు గంగప్రసాదవర్మ మొదలగువారు. వీరిసహాయముచే కౌన్సిలులో దానుతలంచిన ప్రతికార్యమును జయముగాంచెను. ఆసమయములో ది సెంట్రిపై జేషను కమీషనొకటి జయలుదేరినది. ప్రభుత్వముయొక్క రివన్యూరాబడినిగూర్చియు రాష్ట్రీయస్వత్వములనుగూర్చియు నీకమిషను మెంబర్లకొక

మెంటును మాలవ్యా యిచ్చియుండెను. దీనిమూలమున యితని యపారమయిన బుద్ధికుశలత లోకమునకు వెల్లడియయ్యెను. ఇట్టికారణముచేతనే లెజిస్ లేటివ్ యసంబ్లీలోగూడ చాలకాలము మెంబరుగానుండెను. వి. జె. పటేలు డిల్లీయసెంబ్లీ ప్రసిడెంటుగా నున్నసమయమున మాలవ్యాజీ మెంబరుగానుండెను. కొన్ని సమయములలో నతనిమేధాప్రభావమునకు రాజప్రతినిధి కూడ దిగ్భ్రమచెందెను. చాలకాలము కౌన్సిలులోనుండి దేశము యొక్క ధనరాబడినిగూర్చియు వీటివిధానములలో మార్పులను గూర్చియు మిక్కిలి శ్రమపడి కాంగ్రెసున కొన్నియాధారములను కలుగజేసెను. తనప్రయత్నములన్నియు సాఫల్యముగా జరుగువరకును తీవ్రమైన చర్చలుచేసెను. తనఅభిప్రాయములను ప్రజలకు విశదముగా బోధపడునట్లు విపులమయినవ్యాసములను వ్రాసియుండెను. మాలవ్యాజీకి చిత్తరంజనుడన్న గొప్పనమ్మకము. అతనిఅభిప్రాయములు నిర్భేద్యముగానుండి జయమును చేకూర్చునని యితనికి గట్టివిశ్వాసము. ఇండియాప్రభుత్వప్రతినిధి రౌండుటేబిలు కాన్ఫరెన్సుకు డెలిగేటుగా మాలవ్యాజీనికోరుకొని, తనను కలియమనికోరగా వెంటనే మాలవ్యాజీ యీవిషయమును జైలులోనున్న చిత్తరంజనునకు దెలియపఱచి యతని హృదయపూర్వకమైన అభిప్రాయమునకు వేచియుండెను. చిత్తరంజనుడీ సమయములో తనఅభిప్రాయమునీయక దేశనాయకునిపై బెట్టెను. మహాత్ముడు దీనికంగీకరింపలేదు. మాలవ్యాజీ

చిత్తరంజనులు వారుచేసిన పొరబాటు తెలిసికొని పశ్చాత్తాప పడిరి. మాలవ్యాజీ రెండు టేబిలునకు వెళ్ళియున్నచో రాజకీయ పరిస్థితులు తప్పక మార్పుచెందియుండును. లేనట్లున్న, విద్యా జ్ఞానమునకు మేధాప్రభావము మెరుగుబెట్టినట్లు మాలవ్యాజీ యొక్క రిజల్యూషన్ను ప్రజాకర్షణమునకు లోనయ్యెను.

శ్రీ పండిత మదనమోహనమాలవ్యాజీ విద్యార్థులవిష యములో జేసినత్యాగ మపారమని చెప్పవలసియున్నది. విద్యా ర్థులకు కష్టములున్నయెడల వీటిని తొలగించువరకును మాల వ్యాజీ నిద్రపోయెడువాడుకాదు. అందుబీదవిద్యార్థులను జూచిన మిక్కిలి అభిమానముతో బనిచేసెను. అలహాబాదులో జదువు చున్న విద్యార్థులందరును నాపురనివాసులుకారు. పెక్కుమంది చుట్టుపక్కల పల్లెలనుండివచ్చి చదువుకొనుచుండిరి. వీరికి సరియైన వసతులును భోజనసదుపాయములను లేయుచుండెను. విద్యార్థసంఘములనేర్పఱచి వారికి కలుగుబాధలన్నియు సెక్రె టరీలవలన తెలిసికొనుచుండెను. ఈవిషయములో పండితసుందర లాల్, సర్ యేస్టసీమెగ్డొనాల్డు మొదలగువారితో సంప్రదించి హిందూబోర్డింగు గృహమునొకదాని నేర్పాటుచేసెను. బోర్డింగు హౌసులో విద్యార్థులకు భోజనసదుపాయములు వేళకు జరుగు చున్నది లేనిది మాలవ్యాజీ శ్రద్ధతో దెలిసికొనుచుండెను. నిష్కళ్యమైన తనవృత్తినివదలి, తనకువచ్చిన అవకాశములను

ద్రోసిబుచ్చి అలహాబాదులో నిర్మించిన బోర్డింగుగృహమున కితర ప్రదేశములందు ప్రచారముచేసి ధనమును పోగుచేసెను. బోర్డింగులో బీదవిద్యార్థుల కుచితముగా భోజనముపెట్టుటవలన దీనికి మూలధనము కావలసివచ్చెను. ఈకార్యమునకై తన సొంతసొమ్మును వ్యయపఱచెను. ఇన్నివిధములుకష్టపడి బోర్డింగు హౌసును వృద్ధిలోనికి దీసుకొనివచ్చెను. అనేకమంది బీదవిద్యార్థులకిది స్వర్గతుల్యమయి మాలవ్యాజీ ఘనకార్యము శాశ్వతముగా నుండెను. ఈబోర్డింగుబిల్డింగు అలహాబాదులోనున్న దివ్యమందిరములలో నొకటియని చెప్పవచ్చును. దీనికి చాలగట్టి పని ధనమునుఖర్చుపెట్టి చేయించెను. శాశ్వతముగానుండు దివ్యమందిరముగా జేసెను. సర్ యేన్టనీమేక్డొనల్ తరువాతవచ్చిన సర్ జేమ్సులాటచ్చి యీబిల్డింగు మొదటిశుభకార్యమును జరిపెను. మాలవ్యాజీయొక్క త్యాగ మతీతమయినదని మనము గ్రహింపకతప్పదు. విద్యార్థులవిషయములో నితనిశ్రద్ధాభక్తులనుగ్రహించి స్కూలుకమిటీలో మెంబరుగానుండమని తనిని బలవంతపెట్టిరి. చాలకాలము కమిటీలో మెంబరుగానుండి గొప్ప సేవ చేసియుండెను. కమిటీకధిపతియైన రాబర్టుప్రభువు యితని త్యాగమునకు జాలసంతసించెను. దేశసేవకితడు తగినమానవుడని కొనియాడెను. మఱియు విద్యావిషయములోనేగాక మతవిషయములలోగూడ నంతశ్రద్ధనువహించి మాలవ్యాజీ పనిచేసియుండెను. మతమన్న యితనికి మొదటినుండియు నభిమానము

కలదు. మతము నుద్ధరించినపుడే, వ్యక్తిగౌరవమును దేశము గౌరవమును కలుగునని యితనిఅభిప్రాయము. మతమునకు గౌరవము జూపనియెడల వ్యక్తియొక్క కార్యములందు గౌరవముండదనియు. మతోద్ధారణకై ప్రతివ్యక్తియు పాటుపడవలెననియు మాలవ్యాజీ చెప్పెను. మతద్వేషకులను మాలవ్యాజీ గౌరవించువాడుకాదు. మతమే దేశాభివృద్ధికి ప్రధానము. మతములేనియెడల సర్వనాశనమునకు కారణంబగునని యితని ముఖ్యోద్దేశము. మఱియు దేశములో ననేకమతములున్నవి. ప్రతిమతమును గౌరవింపవలయును. తనమతమును వృద్ధిచేయుటకు ముఖ్యముగా పాటుపడవలయును. మతసేవచేసినచో దేశసేవచేయనచ్చును. దేశాభిమానులకు మతగౌరవమొక ముఖ్యలక్షణమైయున్నదనియు మాలవ్యాజీ చెప్పెను. సనాతనసంబంధమయిన మతభావముల నితడు గౌరవించెను. వీటివృద్ధికై పాటుపడెను. దేశములో మతముల నుద్ధరించుటకై గట్టిప్రయత్నముచేసెను. మతముపై గొప్పగ్రంథముల నూతనమైన అభిప్రాయముతో బయలు పడవలెనని యితని యభిలాష. అట్టిగొప్పగ్రంథములను కొన్నిటిని మాలవ్యాజీ వ్రాసియుండెను. పాఠశాలలలో మతబోధన చేయుట చాలమంచిదని మాలవ్యాజీ ప్రచారముసల్పి జయప్రదముగా సాగించెను. పూర్వులు నియమించిన మతసంబంధమైన స్మృతులు శాస్త్రములు వేదములు మనము పఠించి వీటినియమముల నాచరణలో బెట్టుట మాలవ్యాజీ అభిప్రాయ

మున్నది. ఈఅభిప్రాయములతో 1906 సంవత్సరం జనవరి నెలలో అలహాబాదు నగరములో సనాతనధర్మ మహాసభ అను నొకదానిని స్థాపించి, దానికనేకమం దభిమానులను జేర్పించెను. ఈసభకు చాలధనమును వ్యయించి, శరీరశ్రమను నెనుదీయక సభను జయప్రదముగాజేసి ప్రజల కుపకారము గావించెను. ఈవిధముగా మతమును విద్యను సమముగా బైకివచ్చునట్లు మాలవ్యాజీ పాటుపడి తనయావశక్తి నుపయోగించి ప్రజలకు నుపకారముజేసెను. రాజారామమోహనరాయలు మొదలగు మహనీయులు మతమునకుగూర్చి చేసినట్లో సంతశ్రమపడియుం డిరో సంతశ్రమయు మాలవ్యా తీసుకొనిపనిచేసెను. విద్యా మతములవలననే ప్రజలయొక్క ఔన్నత్యము నుద్ధరింపవచ్చునని యు ప్రజలయొక్క వివేకము పెంపొందుననియు మాలవ్యాజీ చెప్పియుండెను. తనకు సాధ్యమయినంతవరకును ప్రజలకు ధర్మ మార్గమును జూపెను. వృత్తివలన తనకుంబోవు ధనగౌరవముల ను వదలుకొని తనకున్న సర్వస్వమును దేశప్రజలకై త్యాగము చేసి మాలవ్యాజీ తనజీవితమును పావనచేసుకొనెన నభిప్రాయ మును పూర్తిగావీడి యిదియే తనజీవితముయొక్క ముఖ్యకర్తవ్య మని, ధీరమనోభావముతో యిదివరకు పనిచేయుచుండెను. వీటి సంబంధమైన గొప్పసంస్థలను నెలకొల్పి వాటిని శాశ్వతముగను వృద్ధిలోనుంచుటకు బ్రచారముగావించి మూలధనములను సంపా దించి శాశ్వతమయిన అభిమానులను జేకూర్చి తనశక్తి కిమించిన

శ్రమకులోనై యుండెను. మాలవ్యాజ జీవితములో మనమెల్ల ప్పుడును జ్ఞాపకముంచుకొను ఘనకార్యమొకటి యున్నది. ఇది యెన్ని సంవత్సరములకైనను మఱపురాదు. ఇతనికి కాశీలో విశ్వ విద్యాలయమును స్థాపింపవలెనని గొప్పకోరిక ఉండెను. అప్పటికి కాశీపట్టణము లో కాశీ సెంట్రల్ కాలేజీయని యొకటి మాత్రము నిర్మించియున్నది. ఈ సెంట్రలు కాలేజిని బిసెంటు కష్ట పడి స్థాపించెను. అప్పటికది శ్రమముమయిన వృద్ధిలోనే యుండెను. ఒకవ్యక్తికి మతసంబంధమైన వ్యక్తిగౌరవ విద్యాప్రదేశము మధ్య కముగా నుండవలెనని ను ప్రతివ్యక్తిని మహాగౌరవమును ధన బలమును వివేకమును కలుగజేయుననియు, దానికి ముఖ్య ముగా కాశీనగరములో నొకవిద్యాలయమును స్థాపించవలయు నను కోరిక స్ఫురించినది. ఇదియే రాత్రింబవళ్ళు. యితని మన స్సులో బనిచేయుచుండెను. ఇట్టి భారతీయ విశ్వవిద్యాలయము ను నిర్మించుటకు లక్షలకొలది ధనము కావలసియుండెను. ఈ విషయములో మహారాజులను కలసిసంప్రదింపవలసి యుండెను. శరీరశ్రమధికముగానుండును. దానికి ప్రథమమున నొకస్కీమును తయారుచేయవలసి యుండును. దీనికి చాలకాలముపట్టును. కాని జయముగాంచిన లోకవిదితమైన ఖ్యాతికలుగును. మాలవ్యాజీ వంటి పవిత్రమయిన మహాపురుషుడు తలపెట్టినపుడట్టి అసాధ్య మయిన కార్యమయినను సాఫల్యము గాకమానదు. ఎట్టికష్టసాధ్య మయిన ఆటంకములు కలిగినను యిట్టిమహానుభావుని దృష్టిని

ప్రచారించిన మార్గము తెలిసిపోవును. దేశములో బ్రిటి యుద్యమమునకు. అనుకూలురు ప్రతికూలురు కూడనుందురు. అందుముఖ్యముగా ప్రతికూలు లధికముగానుందురు. మాల వ్యావంటి గొప్పసుధావంతుల కిట్టిసమస్య మంచిదిగానుండు. ఇతనభిప్రాయముతో ఏకీభవింతురు. ధనవంతుల సహాయము చాలఅవసరమైయున్నది. కాని అందరు ధనవంతులు నొకే అభిప్రాయముతో నుండరు. మరియు జమీందారులు రాజులు యొక్క సహాయము చాలముఖ్యము ఇదిసామాన్యముగా లభింపదు. ముందీవిషయమును ప్రజల హృదయమున నాటిం చుట చాలకష్టతరమగు విషయము. ఈవిషమస్థితులన్నియు మాలవ్యాకి తెలిసియుండియు ఉద్యమములో సాధింపవలయునని స్కీమును ప్రారంభించెను. దీర్ఘముగా సమయములో పెట్టవల యును, సంవత్సర పోషణ కెందరుండవలయునను దీర్ఘముగా కొన్నిసంవత్సరములు తిప్పించి సువరకము. ప్రారం భించెను. మాలవ్యాకు తోట్టు ప్రతికార్యమునకు ఎనను స్వాభిమాన మధికము గానుండెను. జయప్రదమగునను నట్టినమ్మ కము హృదయమున నాటియుండెను. ఇతరుల కనుమానము కలిగినను మాలవ్యాకి తనధైర్యమునువీడక తనయనరకు తనమనో శక్తిని ప్రయోగించి పనిచేయును. ఏగొప్పసమస్య గనుకొనిచాల మందిగ నమ్మకము లేకపోవచ్చును. కొంతమంది అనుమానము గానే మాట్లాడుచుండవచ్చును. మాలవ్యా మాత్రము ఏకదృష్టి

తో బనిచేసెను. తానుతలంచిన కార్యము తప్పక జయప్రదము గా జరుగునని తేల్చుటకొరకు యీశాజ్యోతితని యందుద్భవించెను. ఒక కర్రికునిప్పంటిన తరువాత అగ్ని యెట్టివిధముగా బ్రజ్వరిల్లునో అట్టివిధముగానే యితనిలో ఆశాజ్యోతి ప్రజ్వరిల్లెను. దీనితో క్రమముగా పట్టుదలవహించెను. అన్నివిధముల పవిత్రమైనకార్యము. ప్రజారంజకమయిన విషయము. అనేకవేలమంది ప్రజలు దీనివలన బాగుపడుదురు. విద్యకు కేంద్రస్థానమగును. ఇతనిలో నొకవిధమగు పవిత్రమయిన మూఢతనము ప్రవేశించినదని యీవిషయములలో నితనిస్నేహితులలో నొకరు చెప్పియుండిరి. ఇదిపూర్తి యగువరకు నితని పవిత్రనీమమును విడవడనిచెప్పిరి. ఇంతటి మనోధైర్యముతో కార్యమును చేయనారంభించెను. కొద్దిదినములలో తప్పక కాశీలో విశ్వవిద్యాలయము శాశ్వతముగా నిర్మింపబడునని చాలమందికి నమ్మకముజనించెను. తన స్నేహితబృందమునకీవిద్యాలయ ముఖ్యాభిప్రాయము నితడు వెలిబుచ్చెను. శాస్త్రసంబంధమైనట్టియు, మతహితోపదేశముతోగూడిన భాషాజ్ఞానమునకై యిట్టి విశ్వవిద్యాలయ మత్యవసరమని మాలవ్యాజీ చెప్పియుండెను. అతడు చెప్పినట్లుగా నేటి కాశీవిశ్వవిద్యాలయములో నాటివిషయములన్నియు వృద్ధిబొందుచున్నవి. దేశమంతటికి నిది ముఖ్యమైన విద్యాపీఠమైనది. ఆంధ్రదేశమునుండి ప్రతిసంవత్సరమును వేనకువేలు విద్యార్థులీ విశ్వవిద్యాలయ పరీక్షలకు బోవుచుండిరి. 1944 సంవత్సరము

వరకును తెలుగుభాషకూడ నేర్పబడెడిది. తరువాత సాంస్కృతము నుఁబెట్టి తెలుగును పూర్తిగా దీసివేసెను. ఇతర విశ్వవిద్యాలయము ములకు ఆంధ్రులను రానియ్యడము లేదు. ఒక్క కాశీవిశ్వవిద్యాలయమే ఆంధ్రవిద్యార్థులకు తావునిచ్చుచుండెను. చాలమంది ఆంధ్రదేశవిద్యార్థులు కాశీపరీక్షలలో నుత్తీర్ణులై విముక్తినొందు చుండిరి. వారి పెద్దచదువుల కిదియే యాధారభూతమై యుం డెను. మనలందరకు నిట్టిభిక్షను మాలవ్యాజీ పెట్టెను.

ఇప్పటికి మాలవ్యాజీ తనవృత్తికి పూర్తిగాస్వస్తిచెప్పి యీపనియందు నిమగ్నుడవదలంచెను. ఈకార్యము పూర్తియైన చో దేశమున కపారమైన యుపకారముచేసినట్లు మాలవ్యాజీ తలంచెను. ప్రజాయశోక్తి తప్పకవృద్ధిపొందునని తలంచెను. తన వృత్తినుండి తానువిరమించినను తనకుమారుడైన పండిత రామ కాంతమాలవ్యాజీ ప్లీడరీచదువును పూర్తిచేసి అలహాబాదు హై కోర్టులో బ్రవేశించెను. దీనివలన మాలవ్యాజీకి కొంతమనశ్శాంతి కలిగినది. నిశ్చయముగా తనమనస్సునం దెంతకాలమునుండియో వేదించుచున్న కార్యము నిర్విఘ్నముగా నెరవేరునని గట్టినమ్మక ము కలిగెను. కాశీవిశ్వవిద్యాలయమునకు కావలసిన పూర్తియైన స్కీమును తయారుచేసి ముఖ్యమయిన మహారాజులను, ప్రత్యేక మెస్టేటుదారులను జమీందారులను కలిసికొనెను. దేశనాయకు లను కలిసికొని [illegible] స్కీమును తెలియజేసెను.

ఈవిషయమై యితడెక్కడకువెళ్ళినను గొప్పగా నాహ్వానించిరి. మిక్కిలిగౌరవముజూపిరి. ఇందునిమిత్తమయి కావలసిన ధనసహాయముచేయుట కుద్యుక్తులైరి. అనేకమయిన ముఖ్యవ్యక్తులు దీనిని గౌరవించి కార్యసాఫల్యమునకై మాలవ్యాజీతో సమముగా బాటుపడిరి. మహారాజులును జమీందారులును లక్షలమీద ధనసహాయముచేసిరి. కార్యమును జయప్రదముగా జరుగునేర్పాటుగావించిరి. మంచిశుభముహూర్తమున విశ్వవిద్యాలయ పునాదిని నెలకొత్పెను. ఆదినమునుండియు అవిఘ్నముగా యదివరకు ఒకేరీతిని జరిగెను. ఎట్టియాటంకములును కలిగియుండలేదు. విశ్వవిద్యాలయమునకు గావలసిన దివ్యమందిరములు అతిశీఘ్రకాలములో బూర్తియయ్యెను. ఈవిశ్వవిద్యాలయములో ప్రతిశాస్త్రశాఖ పూర్తిగానుండెను. వృత్తిసంబంధమయిన శాఖలున్నవి. ప్రపంచజ్ఞానము కలుగజేయు భాషలున్నవి. సమస్తవిషయములను చక్కగా పరిశీలించి మాలవ్యాజీ విద్యార్థుల కనుకూలముగా నుండునట్లును యిట్టివిద్యనభ్యసించి దేశమునకు సేవచేయుశక్తి సామర్థ్యములను గ్రహింపగలుగునట్లును యేర్పాట్లుగావించెను. కాశీవిశ్వవిద్యాలయమునకు సంవత్సరమునకు వచ్చురాబడిగాక గానుకలు చాలనున్నవి. దీనికికొంత మూలధనము శాశ్వతముగానుండునట్లు మాలవ్యాజీ యేర్పాటుచేసెను. ఇందు పనిచేయు నుపాధ్యాయులు వెక్కుమంది విదేశములకువెళ్ళి శాస్త్రములను చదివినవారును గొప్పయనుభవసీయులై యుండిరి.

గతముప్పది సంవత్సరములనుండియు పండిత మదనమోహనమాలవ్యాజీ విదేశవస్తు విసర్జనవిషయమయి చాలపాటుపడి యుండెను. 1881 వ సంవత్సరములో అలహాబాదునగరములో దేశీటెజారల్ కంపెనీని స్థాపించిరి. స్వదేశీవృత్తుల నభివృద్ధిచేయుట దీనిముఖ్యోద్దేశము. మాలవ్యాజీ యాకంపెనీలో ముఖ్యుడుగానుండి చాలపనిచేసెను. అప్పటినుండియు స్వదేశవస్తువులనే తానుపయోగించుచు ప్రజలనుకూడట్టి మార్గములో నడవమని ప్రోత్సహించెను. ఇతర దేశములన్నియు వాటియొక్క స్వదేశ వస్తువులం దెట్టియభిమానమును జూపుచుండెనో అట్లేమన హిందూదేశములన్నియు వాటియొక్క స్వదేశవస్తువులందెట్టి యభిమానమును జూపుచుండెనో అట్లేమన హిందూదేశస్థులుకూడ సాధ్యమయినంతవరకును మనదేశముతో తయారగుచున్న వస్తువులనే వాడవలయునని మాలవ్యాజీ ప్రజలకు బోధించెను. విదేశవస్తువులను విసర్జించుటయేగాక స్వదేశవస్తువులను గౌరవించుట మనకువిధియైయున్నది. ఇట్లుచేసినచో తిండిలేక బాధపడ నేకమందిని మనము పోషించినవారమగుదుము. క్షుద్బాధచే బాధపడు మనదేశస్థులనుచూచి మనము సహింపగలమా! వారిని కాపాడుటయే దేశసేవయొక్క కర్తవ్యము. 1905 సంవత్సరములో కాశీనగరమందు యిండియను యిండస్ట్రియలు కాన్ఫరన్సును నిర్మాణించిరి. మరల 1907 సంవత్సరములో యునైటెడ్ ప్రావిన్సు యిండస్ట్రియలు కాన్ఫరన్సుఅని అలహాబాదులో

స్థాపించినపుడును మాలవ్యాజీ వాటిలో మెంబరుగానుండి చాల శ్రమతో బనిచేసి వాటికార్యక్రమమును నడిపించెను. టెక్నికలు యొద్యోకేషన్న యితనికెక్కు వభిమానము. దీనిని వృద్ధిచేయుటకు చాల ప్రయత్నము చేసె ముఖ్యముగా విశ్వవిద్యాలయమును స్థాపించుట కిదియే కారణము. 1907 సంవత్సరమున సర్ జాన్ హీవట్ గవర్నమెంటు స్థాపించిన నెయినితాల్ యిండస్ట్రియలు కాన్ఫరెన్సులో సభ్యుడు మెంబరుగానుండి పనిచేసెను. ఇట్టి కార్యములో బనిచేసి గొప్పయనుభవమును సంపాదించెను. ప్రయాగలో గొప్పపంచదార కంపెనీ నియమించుటకు ముఖ్యకారకుడీతడనియే చెప్పవలయును. యునైటెడ్ ప్రావిన్సుయిండస్ట్రియలు కాన్ఫరెన్సు ప్రారంభమయిన తరువాత నిదియే మొదటి యుద్యమము. ఈ పంచదారకంపెనీ జయప్రదముగాసాగినది. మంచిఫలితములు చేకూరెను. స్వదేశపరిశ్రమలు వృద్ధిపొందుటకు శాస్త్రజ్ఞాన ముండవలయునని, దీనికి విద్యయవస్యమనియు మాలవ్యాజీ గ్రహించి విద్యయు, మతముయు, శాస్త్రసంబంధమయిన జ్ఞానమును చేకూర్చువిద్యనుపెట్టి విశ్వవిద్యాలయములో స్వదేశపరిశ్రమలకు వీలుగాజేసెను. విద్యకే ప్రాముఖ్యతనీయక పరిశ్రమలకు ప్రాముఖ్యతనిచ్చెను. ప్రతివ్యక్తికిని పరిశ్రమలందు జ్ఞానము చేకూర్చునంతటి విద్యయున్న చాలునని మాలవ్యాజీ యొక్క అభిప్రాయము. ఇట్టిఅభిప్రాయముతోనే కాశీవిశ్వవిద్యాలయమును స్థాపించి సఫలమనోరథుండయ్యెను.

సాంఘిక ప్రపంచములో గూడ మాలవ్యాజీ చాలపాటు పడియుండెను. ఇతడు వ్యక్తిగతముగా చాలధర్మకార్యములను చేసినవాడు. ఇతడు దాతయని చెప్పవలయును. తనకున్నంతలో దానము నెల్లప్పుడును చేయుచుండును. ఇతడుచేసిన గొప్పదాన మింతింతయని చెప్పుటకు వీలులేకపోయినను వేలకొలది ప్రజలకు చేసిన చిన్నచిన్న దానములకు లెక్కలేదు. ఇవిప్రపంచమునకు వెల్లడిచేయుటకు వీలులేనిదానములు. వేలకొలదిదొంగదానములను చేసియుండెను. ఇవన్నియు నితని హృదయపూర్వకమైన కార్యములని గ్రహింపవలసియున్నది. సంఘోద్ధారణకై పాటుపడుచు కష్టస్థితిలోనున్నవారికి సహాయమగుచు వారియొక్క బాధలను నివారించుటకై తనయొక్క స్వంతధనమును వ్యయపరచి శ్రమపడువాడు. సంఘములనుద్ధరించి సంఘములో మంచిఅభిప్రాయములను ప్రవేశపెట్టి వాటిని ధర్మమార్గమైన యాచరణలో నుంచుటకనేక విధముల పాటుపడెను. ఒకప్పుడు అలహాబాదునగరములో ప్లేగువ్యాధి బయలుపడెను. అప్పుడుమాలవ్యాజీ అలహాబాదు మున్సిపాలిటీకి వైస్ చైర్మన్ పదవిలోనుండెను. అప్పటి అలహాబాదు కలక్టరైన ఫిరాజుషారు మాలవ్యాను నగరములో వ్యాధినివారణకై సహాయముగా నుండమని కోరెను. వెంటనే మాలవ్యా అందుల కంగీకరించి నడుముకట్టి పనిచేసెను. అలహాబాదు నగరములో మాండీఅను ప్రాంతమున ప్రథమముతో నీప్లేగు బయలుదేరి యక్కడ ప్రతియింటను మరణములను

కలుగజేసెను. మాలవ్యా విశ్రామములేక రాత్రింబవళ్ళు యాప్రాంతములో దిరుగుచు తగిన చికిత్సా సదుపాయములను చేయించుచు నిద్రాహారములులేక పనిచేసెను. క్రమముగా నీ వ్యాధి పట్టణమంతయు బ్రాకెను. మరణములు హెచ్చెను. తక్కిన కమీషనర్లుకూడ మాలవ్యాజీవలెకష్టపడి రాత్రింబవళ్ళు పనిచేసియుండిరి. మాలవ్యాజీపడిన కష్టమునకు మితములేదు. నగరమంతయు గస్తీతిరుగుచు తగినయేర్పాటులను త్వరితముగా జేయుచు నతిశీఘ్రకాలములో వ్యాధిని నగరమునుండి తొలగించెను. మాలవ్యాజీ పరిశ్రమను కలక్టరు మిగుల కొనియాడెను. ఇతని ఔదార్యమునుగూర్చి గవర్నమెంటునకు వ్రాసెను.

సోహాభేషియాభల్ అనుప్రదేశమున ఆరోగ్యకేంపు నియమించి రమారమి 1900 కుటుంబముల నీప్లేగువ్యాధినుండి రక్షించెను. రాత్రింబవళ్లు యీకేంపులోనేయుండి మాలవ్యాజీ ప్రజలకు దగిన సదుపాయములను చేయుచు వ్యాధిని వ్యాపింపకుండజేసెను. మదనమోహనునికి బ్రజలయందెట్టి యనురాగమున్నదో గ్రహింపుడు. జాతిమత వివక్షతతోబనిలేక ఎవ్వరికైన నాపదలు సంభవించిన, మాలవ్యాజీ యాబాధలు తనకు సంభవించినట్లు భావించి వారికి బాధనివారణ జరుగువరకును నిద్రపోడు. విశేషమైన ప్రజ్ఞాదురంధరుడు కాబట్టి మాలవ్యాజీ తలపెట్టిన కార్యముల కితరుల సహాయముకూడ నెంటనే

కలుగుచుండును. అందుచేతనే యితనికార్యము లవిఘ్నముగా జరుగును. ప్రజోపకారమైన కార్యములుగాన చాలమంది మంచి వారు తప్పక పూనుకొనుచుందురు. కాబట్టి మాలవ్యాజీ కార్య ములన్నియు ఘనకార్యములని మనకువిశదమే; ఇట్టికార్యములకు దైవబలమధికముగా నుండును. విశేషమయిన మేధావంతుడు గాన మాలవ్యాజీ దేశసేవయు, ప్రజాసేవయే ప్రధానముగా నెంచి యట్టికార్యములకు బాగొనుటకు వెనుదీయడు. దేశప్రజ లకు జ్ఞానోద్దేశమును కలుగజేయుట కనేకమయిన కార్యములను జేసి వ్యక్తిగతమయిన కీర్తినిగడించెను.

అలహాబాదులో నెలకొల్పిన ఆరోగ్య కేంపునకు బ్రితిరో జునను పొద్దుట సాయంకాలము మాలవ్యాజీవెళ్ళి విషయము లను తెలిసికొనుచు, ప్లేగుహాస్పత్రికి వెళ్ళి యక్కడి పరిస్థితులను గమనించుచుండెను. ఆరోగ్య పరిశ్రమనుగూర్చి అధికశ్రమను తీసికొనుటచే చాలమంది ప్రజలు రక్షింపబడిరి. ఈపరిశ్రమ యొక్కలి అభివృద్ధిలోనికి వచ్చినది. చాలమంది ప్రజలిక్కడకు వచ్చి పనిచేయుచుండిరి. ఆరోగ్యసంబంధమయిన విధులనుకొన్ని టిని నేర్పుటజేసి ప్రజలకు సౌకర్యములు కలుగజేసెను. లెజిస్ లేటివు కౌన్సిలులో మాలవ్యాజీ నున్నకాలములో మోడల బస్తీ లు కట్టమని గవర్నమెంటును ప్రోత్సహించెను. ఇట్టివి చాలవరకు నిర్మింపబడెను. పెద్దపట్టణములలో నిరుకుగానున్న స్థలములో

గృహములనుదీసివేసి విరివిగాకట్టుట మంచిదని మాలవ్యాజీ కొన్నిటిలో నేర్పాటుజేసెను. అలహాబాదు కాన్పూరు మొదలగు పట్టణములలో గృహములను విశాలముగా గట్టునేర్పాట్లుచేసిరి. చక్కగ తీరినవరుసలో గృహముల నిర్మించిరి. ఆసమయములో నైనితాల్‌లో ఆరోగ్యకాన్ఫరెన్సు అనుదానిని స్థాపించిరి. దీనికి మాలవ్యాజీ చేసిన దేశసేవకు ప్రజలందరితనియందు స్వానుభూతినిచూపుచు సతనిజీవితస్వేచ్ఛకు దేవుని ప్రార్థింతురుగాక!

మాలవ్యాజీ రాజవిషయములో బనిచేసినంతలో ప్రథమమున లెజస్‌లేటివు కౌన్సిలులనుగూర్చి శ్రమతో బనిచేసియుండెను. 1886 సంవత్సరములో కలకత్తానగరములో జరిగిన యిండియను నేషనలు కాంగ్రెసుసభలో కౌన్సిలుగూర్చి నీవిధముగా మాట్లాడెను. వీటినిగూర్చిముందు తనయభిప్రాయములను తెలిపెను. రాష్ట్రములోనున్న లెజిస్‌లేటివుకౌన్సిలులలోను, గవర్నరుజనరలు కౌన్సిలులోను మెంబర్ల సంఖ్య నధికముచేయవలెను. మొత్తము మెంబర్లకునగము యెన్నికలద్వారా కౌన్సిలులను ప్రవేసించవలయును. మిగిలినవారిలో నగము ఆఫీసర్ల పదవులనుండియు మిగతానగము మెంబర్లు గవర్నమెంటువారు నేమన్లుగా నుండవలయును. రాష్ట్రసంబంధమయిన యెన్నికలువోటు సరియైన బుద్ధిశోధనీయగలవారికే అధికారముండవలెను. పామర జనమునకు వోటువేయు నధికారముండరాదు. వారియొక్క స్వ

తంత్ర శక్తినుపయోగించి వోటునీయుశక్తి గలుండవలెను. బెంగా
ళులోను బొంబాయిరాజధానిలోను మ్యునిసిపాల్టీలు జిల్లాబోర్డులు
విద్యాలయములు వర్తకసంఘములద్వారా లెజిస్ లేటివు కౌన్సి
లు మెంబర్లను ఎన్నుకొనుచుండిరి. చెన్నరాజధానిలో గూడ పై
విధముగానే యెన్నికలు జరుగవలయును. పశ్చిమోత్తర రాష్ట్ర
ములోను జౌధరాష్ట్రములో నెన్నికలు పైవిధముగా జరిగినను
గవర్నమెంటు నామినేషనులు తగ్గియుండవలెను. అన్నిజాతుల
వారికిని యెన్నికలను మామూలుగా నుండునట్లు ప్రభుత్వము
చూడవలెను. వోటునిచ్చువారిసంఖ్య జాతులనుండి తీయవలెను.
ముఖ్యముగా మున్సిపాల్టీలు జిల్లాబోర్డులు విద్యాలయములద్వా
రా వచ్చుకౌన్సిలర్లసంఖ్య అధికముగా నుండవలయును. వైస్రాయి
కౌన్సిలు యెన్నికలు జరిగినతరువాత యిండలి స్పెషలు కేబినేటు
మెంబర్లు, యితర రాష్ట్రములలోనున్న కౌన్సిలమెంబర్ల వలన
యెన్నుకొనబడవలెను. ఇదిచాలదేశమున కవసరమైన విషయము
ఎన్నికలద్వారావచ్చిన మెంబర్లుగాని నామినేషను మెంబర్లుగాని
జీతములను తీసికొనరాదు. ఇదివర గవర్నమెంటు జీతములను
తీసికొను వారిధనసహాయము కోరవచ్చును. అనగా
వారి యొక్క రాకపోకలఖర్చులను గవర్నమెంటు భరించును.
హిందూదేశములో నివసించు వారందరును జాతిమతసంబంధ
ము లేకుండ లెజిస్ లేటివు కౌన్సిలులో మెంబర్లుగా నుండవచ్చు
ను. కాని వారువిద్యావంతులై యుండుటముఖ్యము. ప్రతిరాష్ట్ర

ములోను ప్రత్యేకముగా ప్రభుత్వ ధనరాబడినిగూర్చి కౌన్సిలులో ప్రసంగించి తగినమార్పులను చేయుచుండవలెను. ప్రతికౌన్సిల లోనున్న ప్రతిమెంబరునకును కౌన్సిలను ప్రతివిషయమునందును ప్రశ్నించుట కధికారమున్నది. అట్టిప్రశ్నలకు సరియైన సమాధానము చెప్పవలసిన భాద్యత కౌన్సిలుపై నాధారపడియున్నది. అట్టి జవాబులు తృప్తికరముగాలేనిచో రిజల్యూషనును మార్పు చేయుటకు కౌన్సిలు కధికారమున్నది. ఏరాష్ట్రములో నైనను డిపార్టుమెంటు సంబంధమైన అల్లరులు జరిగినచో వాటిని కౌన్సిలులో చర్చించి తగినచర్య తీసికొనుటకు కౌన్సిలుకధికారమున్నది. మెంబర్లుఅడిగిన ప్రతివిషయమునకు బూరియైన జవాబులు రానిచో రిజల్యూషనుల నాపివేయుటకు కౌన్సిలుల కధికారముండును. ప్రతిరాష్ట్రములోను లెజిస్లేటివు కౌన్సిలు తీర్మానములు జరుగును. ఇట్టితీర్మానములు ప్రజలకు హానికరముగానున్నచో గవర్నమెంటు నట్టివాటినమలులో బెట్టకుండ నాపుచేయవచ్చును. కాని అట్టిహానికరమైన కారణముల నొకనెలదినముల లోపున కౌన్సిలునకు తెలియపరచవలెను. లోకలుగవర్నమెంటు విషయములో వారు యిండియా గవర్నమెంటు కప్పటికున్న పరిస్థితుల విశధముగా తెలియపరచి దానిపై వారు తీసికొనుచున్న చర్యను చెప్పవలెను. వారిలోవారికి పర్యవసానము లేనియెడల స్టేట్ సెక్రిటరీకి తెలియపరచవలెను. అప్పుడతడు పార్లమెంటులోబెట్టి అక్కడ తీర్మానమును తరువాత యిండియా గవర్నమెంటు

ద్వారా గవర్నరు జనరలు కౌన్సిలునకందజేయును. ఇక్కడనుండి రాష్ట్ర మెంబర్లకు దెలియును. లెజిస్లేటివు కౌన్సిల విధానము లిట్లుండ వలెనని తెల్పి మాలవ్యా తరువాత తనుపోద్ఘాతము నిట్లు మొదలిడెను.

"ఆర్యులారా!

గవర్నమెంటునకును ప్రజలకునుకూడ ముఖ్యముగా కౌన్సిలు విధానమును తెలియజేయవలసి యున్నది. దేశములో నున్న ప్రజలకే నిట్టిరాజ్యాంగ విధానము తెలియును. మిగిలిన వారికి తెలియదనియే గ్రహింపవలసి యున్నది. కాని ప్రజలకందరకును దీనిభావమును బోధపఱచినచో ప్రతిరాష్ట్రములోనున్న ప్రజలు దీనికంగీకరింతురు. ప్రజల సదుపాయమునకై యిట్టియే ర్పాట్లును గావించవలసి మయినది. కలకత్తా, బొంబాయి, మద్రాసు, పాట్నా, డక్కా, ఫైజాబాదు మొదలగు ప్రదేశములనుండి వచ్చిన డెలిగేట్లు యీవిషయమును పూర్తిగా గ్రహించియుండిరి. అలహాబాదునుండి నేనుడెలిగేటుగా వచ్చియున్నాను. నా యభిప్రాయ మీడెలిగేట్లకు తెలియజేయుచుంటిని. బ్రిటిషు ప్రభుత్వమునకు మనమట్టి విషయములను చెప్పుటలో ప్రయోజనము లేదు. దీని ప్రాముఖ్యతనుగూర్చి వారికి దెలియజేయ నవసరముండదు. వారివద్దనుండినదిమనకొక వరమును గ్రహించుట. ప్రజలకున్న స్వాతంత్ర్యము నడుగంటచేసి సేవకావృత్తిలో వారి

నుంచి రాజ్యపరిపాలనాచేయు ప్రభుత్వమునకు మనమేమిచెప్పిన ప్రయోజనముండునో గ్రహింపుము. అట్టిప్రయోజనము జరుగు వరకును మనముసాధించుట మనకు విధియైయున్నది. బ్రిటిషు ప్రభుత్వమునకుగాని బ్రిటిషుజాతికిగాని తెలియజేయు నవసరము గుర్తించుటలేదు. ప్రస్తుతము బ్రిటిషుప్రభుత్వము మనపై అధికారము చూపుచున్నది. మనస్వతంత్రశక్తి అడుగంటుచున్నది. వీరొకప్పుడువారిస్వాతంత్ర్యంనుగూర్చి పాటుపడినవారే అనువిషయం మఱచియుండిరి. ఇట్టిస్వతంత్రపరిపాలనకై శత్రువులనుసాధించిరి. అనేక యుద్ధములు చేసిరి. వారికున్నపట్టుదలయే హిందూదేశప్రజలుకూడనున్నదని వారు గ్రహింపకపోలేదు. అంతమాత్రమున వారుమనకు స్వాతంత్ర్యము నిచ్చెదరా ? మనస్వతంత్రను గూర్చి వారినాలోచింపమని మనము చెప్పవలసిన భాద్యత మనపైయున్నది. రిప్రజెంటేషనులేని ఆంగ్లేయ ప్రభుత్వమెక్కడనైనయున్నదా! ప్రతివిషయమును యెన్నుకొనిన నాయకుని ద్వారా తెలిసికొనినగాని వ్యవహారములను వారుపూర్తిచేయరు. అటువంటి రాజకీయ విధానములు మనకుమాత్రమక్కరలేదా? వారుమన పరిపాలకులుగాన వారువిధానములువేరుగాను మనవిధానములు వేరుగానుండు టసంభవమని వారికిమాత్రము తెలియదా! బ్రిటనులో తక్కినవిషయములన్ని నొక్కవిధముగాను రాజకీయ విషయము నొక్కటి నొకవిధముగాను చూచెదరు.

బ్రిటిషులు వారిరాజ్యాంగ విధానపద్ధతులన్నియు సమము
హిందూదేశ పరిపాలనా విధానములో నివిపూర్తియైన వ
వ్యక్తిగత సామాన్యములు మనము కలుగజేయుచుంటుమని వా
హృదయపూర్వకముగా చెప్పునవదు. ఈవిధముగా వారెన్న
ను చేయరు. ఏదేశములో స్వాతంత్రమునకు ప్రజలు పాటుప
డయుండలేదు. వారియొక్క స్వాతంత్ర్యశక్తి నెట్లు చెందనీడి బ
నత్వములో నుందురు. కొన్ని వందల సంవత్సరముల క్రిందట వ
రూపేణ యీస్టుయిండియా కంపెనీవారు యిండియాకు స్నే
భావముతో వచ్చి క్రమముగా దేశము నాక్రమించుకొని తుద
మునకు ప్రభువులైరి. కొన్ని వేల మైళ్ళ దూరమునుండివచ్చి హి
మునకు ప్రభువులై హిందూదేశమందలి స్వాతంత్ర హక్కుల
యును రద్దుచేసి వారిపరిపాలనా విధానమును నెలకొల్పిరి.
వలన మనదేశస్థులకు బానిసత్వము బాగుగావచ్చినది. క్రమ
గా ప్రజలకు నాగరీక మధికమయినకొలది రాజకీయసామాన్యమ
గ్రహింపగలిగిరి. తమస్వతంత్రముకొరకు పోరాడుశక్తి సా
ర్థ్యమువచ్చినపుడు దేశము నిద్రపోవుటసంభవము. ఈవిమ
ములను ప్రభుత్వము గ్రహింపకపోలేదు. వారికి మనదేశస
యొక్కతత్వము బాగుగా బోధపడినది. మనము స్వాతంత్ర పరి
లన చేసికొనుట కింకను మనకట్టిశక్తిసామర్థ్యములు లోకపరిజ్ఞ
ము సరిపోదని వారియొక్కవాదన. వారియొక్క నవనాగరిక
తయును మనదేశయువకులకబ్బిన యువి సర్వసనముగా బ్రిస

చినవి. వారివిద్యాశాలలను సీవ్యసనములవలనను దేశములో ననారోగ్యమధికమై అల్పాయుర్దాయము సంభవించుచున్నది. బ్రిటిషు గవర్నమెంటు లేనిదే పన్నులు విధించుటసంభవమని ఆంగ్లేయుల రాజకీయ బైబిలుగ్రంథములో వ్రాయబడియున్నది. ఇట్టివిధానమును మనవిషయములో వారెందుకు జూపరాదు. మనము వారికి మాటరాని పశువులవలె గాన్పించుచుంటిమి. వారువిధించిన వాటికన్నిటికిని బద్ధులమై యూరకుండుటయే దీనికి కారణము. మనకు కూడ వాక్స్వాతంత్ర్యభావమున్నదని వారు గ్రహించునట్లు మనము చేయవలయును. మనము మాటరానివారివలె యూరకుండుట చాలకష్టము. మనము మాట్లాడుటయేగాక యెట్లుమాట్లాడవలయునో యెందుకు మాట్లాడవలయునో కూడ తెలిసికొంటిమి. ఒకదేశముయొక్క స్వాతంత్ర్యమును చెడగొట్టినంతమాత్రమున నిరంకుశవిధానము మెల్లకాలమును సమముగా నడచుననునమ్మకము వారికిమాత్రమున్నదా! ఎప్పటికైనను దేశకాల పరిస్థితులు మారునని వారికి తెలిసియుండును. నేటికి కాంగ్రెసుఅనే యుద్యమము ప్రచారములో పెట్టబడెను. ఇదియే మనకాధారభూతమయినది కాంగ్రెసు ప్రభావప్రాపకముల ద్వారా మనకురావలసిన రాజకీయ స్వేచ్ఛకై ప్రభుత్వముతో మనము బోరాడవలసియుండును. కాంగ్రెసు మనకు కావలసిన హక్కులన్నిటిని క్రమముగా జేకూర్చగలదను మనోపూర్వకమగు నభిప్రాయములను మనము ప్రవర్తించినచో దప్పక కార్య

సిద్ధి చేకూరదు. మనకెప్పటికైనను ముక్తినిచ్చు యుద్యమ మది యే గ్రహింపవలసి యుండును. నాగరికమయిన దేశములో ప్రజాపరిపాలనమున్న సమయములోనే వారికి రిప్రెజెంటేషను కావలసివచ్చినపుడు మనదేశమున కెంతావశ్యమో గ్రహింపుడు. ఇట్టి కష్టపరిస్థితులలో ప్రజలు రాజకీయ పరిస్థితులను పూర్తిగా గ్రహింపగలిగినపుడు మనకు స్వతంత్రశక్తి నీయకపోయినచో యెంతసౌమ్యముగా నుండునో గ్రహింపుడు. ఆంగ్లేయులు మన దేశాభివృద్ధికై అనేక కార్యములను చేసియుండెను. వారు మన మంచికై చేసిన కార్యములు లేకపోలేదు. వానికై మన స్వానుభూతిని వారికిజూపక తప్పదు. ప్రస్తుతసమస్యనుకూడ వారు దీర్ఘముగా నాలోచించి మనకుకావసిన సదుపాయములు చేసియున్నచో వారియందు మనకుకలుగు యభిమానమును పూర్తిగాజూపక తప్పదు. వారుచేసిన కార్యములకు మనకృతజ్ఞత జూపుచు ప్రస్తుతముమనకు కావలసిన కార్యమును పూర్తిచేయుమని వారినికోరుట మనవిధియైయున్నది. వారుమనదేశము లోప్రవేశపెట్టిన రాజ్యాంగ విధానమును మనము గౌరవింపకతప్పదు. దీనివలనదేశములో ప్రశాంతము చేకూరెను. ప్రతిడిపార్టుమెంటును కట్టుదిట్టముగా బనిచేయుటకు సావకాశములను కలుగజేసెను. కాని వారియొక్కపరిపాలనా విధానము కఠినముగానున్నదని గ్రహింపవలసియున్నది. మనపట్ల వారు దురభిప్రాయముతో నున్నట్లు వారిప్రభుత్వ విధానమునుబట్టి తెలియుచున్నది. ఇప్పటికి మన

దేశమునకు కొన్ని స్వతంత్రహక్కులిచ్చి రాజ్యాంగ విధానమును మనమీద వదలువేయుభారము వారిదై యున్నది. వారుగమనిం చియు మనలను గౌరవించుటలేదు. మనలను చాలహేయముగా జూచుచుండిరి. కొన్నిహక్కులైనను మనలోకలు సెల్ఫు గవర్న మెంటులో నుపయోగించి మనపరిపాలనా విధానమును పరిశీలిం చిచూచుటకూడ మంచిదని నాఅభిప్రాయము. మనము చేయు రాజకీయ సంస్థలలోగూడ మనకు పూర్తిహక్కులు లేవనియే మనము విచారింపవలసియున్నది. మనదేశములో వారు ప్రవే శించి రాజ్యముచేయుచుండ మనస్వాతంత్ర హక్కులను మనీయు మని గౌరవతియముగా వారినికోరుచుండ వారు మూఢముగా నుండుట మనకెంతేహృదయ భేద్యముగా నుండునో యాలోచిం పుడు. ప్రతిఆంగ్లేయవ్యక్తితోను మనము ప్రసంగించి మనబాని సత్వమునుగూర్చి చెప్పినచో స్పష్ట హృదయపూర్వకముగా విచారించును. తనదేశ పరిస్థితులనుబట్టి తనదేశ మనుభవించిన కష్టమునుబట్టి మనదేశముకోరు విషయములను సమంజసముగా లేవనియెట్లుచెప్పగలడు; ఇదిన్యాయమైన విచారణయని గ్రహిం చి తనదేశాభిమానమును వదలలేనందుకు మనకుస్వాతంత్రమిచ్చి నచో వారికి భవిష్యత్తులో జరుగును. వారి కిండియాలోజరుగు సదుపాయములు సీమలోనెక్కడను జరుగవు. ఇతరదేశ ముల ధనముపై సాధారణపడువారు ఒకేసారి వదలుకొనుటెంత కష్టముగానుండును. 1858 సం వత్సరము పార్లమెంటు ప్రకార ము దానిని మేగ్నాచార్టవలె మనము గౌరవించియుంటిమి. దానిప్రకారము విక్టోరియా మహారాణి యేమిచెప్పియున్నదో మునుపే తెలిసియుండునని నాఅభిప్రాయము. ఇండియా ప్రజలను

జాతిమతభేదము లేకుండ అందరిని సమభావముతో గౌరవించు చు వారిని కన్నబిడ్డలవలె చూచుకొని వారిస్వాతంత్ర్య హక్కు పాడుచేయక, వారికష్టములనుకనిపెట్టి పరిపాలనచేయు బాధ్యత బ్రిటిషు ప్రభుత్వమునకున్నదని చెప్పియున్నది. బ్రిటిషువారికి సంబంధించిన తదితర కాలనీలలో నెట్లు వారుపరిపాలన చేయుచుం డిరో యిండియాలో నెట్లుచేయుచుండిరో మనకే తెలియుచు న్నది. అందరిని సమభావముతో జూచుట వారికి విధిగా నున్నది. వారియందుజూపు అభిమానానురాగములను మనకు గూడ జూపవలసియుండును. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను బట్టి మనలను వారు గౌరవముతో జూచుచుండిరనెట్లుచెప్పగల ము, మనరాజ్యాంగ విషయములో మనహక్కులను జూపుటకు వీలులేని పరిస్థితులలో వారుమనల నభినందించుచున్నట్లు యెట్లు గమనింపగలము. రాజ్యాంగవిధానములో మనతో సంప్రదింపక అక్కడపనిచేయుటకు మనకు తావీయక మనముకోరిన మార్పు లను వారువిచారింపక వారిష్టమువచ్చినట్లు ప్రభుత్వమును సా గించునపుడు మనకుమేలుజరుగునని యెట్లుచెప్పగలము. ఇట్టిపరి స్థితులలో మనలనుపిలిచి వారుమనము కోరినవిషయముల నాలో చించెదరను మాటెన్నిటికిని నమ్ముటకువీలులేదు. క్రమముగా ప్రతిసంవత్సరమును వారధికారమే ఎక్కువగానున్నట్లు వారి యొక్క పరిపాలనా విధానమువలన మనకు తేటతెల్లముగా తెలి యుచున్నది. ఇట్టిబానిసత్వములోనుండి వారికి మడుగులొత్తి పనిచేసినచో యెన్నిటికిని మనకు విముక్తియుండదు. ఇదినిశ్చ యము మనము హృదయపూర్వకముగా రంగములో ప్రవేశించి పనిచేసినగాని మనకు తలంచినకార్యము కొన్నిసంవత్సరముల

కేనను సాఫల్యమై మనకు బానిసత్వము తొలగిపోవును. ఆంగ్లేయుల పరిపాలనా కార్యక్రమము దేశదేశమునకును మార్పులు కలుగజేసినగాని సామ్యపద్ధతులమీద నడుపుటలేదు. వారి రాజ్యాంగ పద్ధతులలో మార్పులుకలుగుట కారణములరయుట కు మనకు హక్కు లేదు. మనదేశ ప్రభుత్వములోనే మనకు తావు లేదు. ఇతరవిషయములనుగూర్చి మనమెట్లు సంప్రదింపగలము"

ఈవిషయములనుగూర్చి చెప్పవలసియున్న యింకను చాలకాలముపట్టును. అట్టిఅవకాశ మిప్పుడులేదుగాన కొన్ని మాటలలో విరమించుచుంటిని. ఎంతసేపుమాట్లాడినను మన హక్కులను గూర్చియే చెప్పవలసియుండును. ఇక్కడనున్న ప్రతిమేధావియు నీవిషయములు నంగీకరింపక తప్పదు. మనలో శక్తియున్నదియు లేనిదియు జూపుటకు సమయము వచ్చినది. ఆంగ్లేయులలో నమానముగు ప్రజ్ఞావంతులును మేధావంతులును హిందూదేశములో లేరని మీకేమైన సంశయమున్నదా! అట్టిది లేనపుడు వారుచేయు రాజకీయవిషయములో మనకు మాత్రి మట్టిస్వతంత్రత నెందుకుండరాదని గట్టిగామీలోమీరు విచారణచేసియున్నచో నిట్టిపట్టుదలతోనే మీరుకోరిన హక్కులు మీకుత్వరలో రాగలవని నాయొక్క హృదయపూర్వకమైన నమ్మకము, మీ స్వాతంత్ర్య ప్రేమను వీడక, మీస్వదేశాభిమానమును వదలక మహాధైర్యముతో బనిచేసియున్న తప్పక కొన్నిసంవత్సరములకే మనకు పూర్ణమైన స్వాతంత్ర్యములభించునని నమ్ముచున్నాను. కొన్నివందల సంవత్సరములక్రిందట ఇంగ్లండు దేశము స్వతంత్రమునకై యెన్నికష్టము లనుభవించినదో బ్రిటను దేశచరిత్రముబట్టి తెలియుచున్నది. ప్రతిదేశము స్వాతంత్ర్

మునకై యేదోయొక సమయములో బోరాడియున్నది. అట్టి అద్భుతరుణము మనకిప్పుడు వచ్చియున్నది. ఇట్టితరుణమును పోగొట్టుకొనక, అవకాశములన్నిటిని వినియోగించుకొనుచు కాంగ్రెసు నాయకుల సలహాలమీద నడచినయెడల తప్పక మన కార్యసాఫల్యముండును. మనఅభిలాషలు నెఱవేరును. సర్వదా దేశమందు నిర్మలమయిన ప్రశాంతము కలుగును. దేశమందలి అరిష్ట మప్పుడుగాని తొలగిపోదు. బీదలప్పుడుగాని సుఖింపరు. దేశమునకు క్షేమము పూర్తిగానుండును. ప్రజలకనువగు కార్యములు పరిశ్రమలు వృత్తులు క్రమముగా వృద్ధిపొంది ప్రజలు క్షుద్బాధలేక సుఖింతురు. పూర్తియైన విశ్వాసముతో మీరందరును సోదరభావమును వహించి హృదయ పూర్వకముగా పనిచేసినచో మీకోరికలన్నియు నీరేడును. దైవము మిమ్ముల రక్షించుగాక; దేశమునుద్ధరించుగాక!"

శ్రీపండిత మదనమోహాన మాలవ్యాజీ మరియొకసారి మెడ్రాసు కాంగ్రెసుసభలోగూడ లెజస్లేటివు కౌన్సిలనుగూర్చి తీవ్రముగా మాట్లాడెను. ప్రజలకితని యుపన్యాసములను. కౌన్సిలువిధానములను పూర్తిగా గ్రహింపగలిగిన మాలవ్యాచరిత్రము చాలపూజనీయ మయినది. బాల్యమునుండియు ప్రశక్తమయిన విద్యనునేర్చి ధనరాబడిగల వృత్తిని వదలుకొని దేశసేవయే ప్రాధాన్యముగా నెంచుకొని విద్యార్థులకును ప్రజలకును చేసినసేవఅపారమని గ్రహింపవలెను. ఇట్టి మహావ్యక్తులు దేశములో జన్మించుట దేశభాగ్యమనియే తలపనగును.

వేణు ప్రెస్, బొమ్మ మేకర్స్, రాజమండ్రి

తయారై సిద్ధముగా నున్నవి.

1 మదనమోహన మాలవ్యా
2 చిత్తరంజన దాస్
3 శ్రీమాన్ రాజగోపాలాచారి
4 రవీంద్రనాథ ఠాగూర్

అచ్చులో నున్నవి!

నవాబ్ జిన్నా
అబ్దుల్‌కలాం ఆజాద్
పటేలు సోదరులు
ఆంధ్రరత్నములు 1 భా॥
డిటో 2 భా॥

వలయువారు:—

పసుపులేటి బాపిరాజు
బుక్సెల్లర్సు — రాజమండ్రి.

బాక్సు ప్రెస్, రాజమండ్రి.